



# మహోన్నతులు

పరిచయ వ్యాస సంకలనం





సత్యభాస్కర్

# మహోన్నతులు

సత్యభాస్కర్

# మహోన్నతులు

## పరిచయ వ్యాస సంకలనం

సత్యభాస్కర్

జనమిత్ర ప్రచురణలు

3-8-7, ఫ్లాట్ నెం. 101, ఫేజ్. 1, రాధాదేవి అపార్ట్‌మెంట్స్,
నెహ్రూనగర్, రామంతాపూర్, హైదరాబాద్-13.
**Cell.No.8297127921, 9848391638**

# Mahonnathulu

**short biographies**

**SATYA BHASKAR**

© **రచయిత**

మొదటి ముద్రణ:నవంబర్ 2012

డి.టి.పి.:

శ్రీ గ్రాఫిక్స్, హైదరాబాద్

ముద్రణ:

ఆకృతి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, చిక్కడపల్లి, హైదరాబాద్

ఫోన్ : 040-27664525

**వెల : రు. 75/-**

**కాపీలకు:**

అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు మరియు ప్రచురణ కర్తలు

ప్రచురణ:

**జనమిత్ర ప్రచురణలు**

3-8-7, ఫ్లాట్ నెం. 101, ఫేజ్. 1, రాధాదేవి అపార్ట్‌మెంట్స్, నెహ్రూనగర్, రామంతాపూర్,

హైదరాబాద్-13. **Cell.no.8297127921, 9848391638**

# ముందుమాట

సత్యభాస్కర్ "మహోన్నతులు' గ్రంథంలో సత్యం, భాస్కరత్వం రెండూ కన్పించాయి. ఈ మహోన్నతులు ప్రాంతీయులే కాకుండా అంతర్జాతీయ స్థాయి కలిగి వుండడం విశేషం. సాధారణంగా ఒక దేశీయుడు ఇతర దేశీయుల గురించిగానీ, వారి గొప్పదనం గురించి గాని తెలుసుకోవడానికి ప్రయత్నించరు. అటువంటిది సత్యభాస్కర్ రచయితగా, ముప్ఫై ముగ్గురు ప్రముఖ మేధావుల చరిత్ర క్లుప్తంగా ఈ పుస్తకంలో వివరించడం ఆయన ప్రజ్ఞకు తార్కాణం!

స్వదేశంలోని గొప్పవారి సంగతి తెలియనిమన భారతీయులకు ఈ పుస్తకం విచిత్రంగా కనిపించినా విజ్ఞానం కావాలనుకునే ప్రతివాడు కూడా ఈ ప్రముఖుల చరిత్ర చదివి తీరవలసిందే! ఈ అంతర్జాతీయ ప్రముఖులు మొత్తం ప్రపంచాన్నే వారి రచనలతో ప్రభావం చూపారు. అంతమందిలో కూడా మనకు సాహితి ప్రభంజనం'శ్రీశ్రీ'ని, కార్మికసాహితీ గని మగ్దూం మొహియుద్దీన్‌ను సత్యభాస్కర్ పరిచయం చేయడం చాలా ఆనందంగా వుంది. ఈ ఇద్దరు తెలుగు ప్రముఖులతో కూడా నాకు ప్రత్యక్ష పరిచయం వుంది. ప్రతివాని జీవితం కూడా ఒక విచిత్ర విశ్లేషణ వైవిధ్యం! అటువంటి లక్షణాలు కలిగిన ప్రముఖులే ఈ ముప్ఫై మూడు మంది కూడా!

ఈ ప్రముఖుల జీవిత సారాంశాలు సత్యభాస్కర్ చాలా నేర్పుతో చెప్పి వారి వ్యక్తిత్వం, జీవితం తెలుసుకోవాలనే కుతూహలం ప్రతి పాఠకుడిలో కలిగించగలిగాడు. ఇదే కాకుండా ఇంతమంది గొప్ప వారి జీవితాలు చదివిన ఎవరికయినా ఆ గుర్తింపులో ఒక అంశయినా తాము పొందగలిగితే అదృష్టంగా భావిస్తారు.

చార్లి చాప్లిన్ జీవిత విధానం నన్ను బాగా ఆకర్షించింది. చిన్నతనంలో ఆయన కష్టాలు తర్వాత ప్రపంచస్థాయికి ఎదిగిన కమెడియన్‌గా రాణించడం అందర్ని ఉత్తేజితులను చేస్తుంది. విదేశాలలో వున్న తెలుగు ప్రముఖ వ్యక్తి ఎల్లాప్రగడ సుబ్బారావును కూడా ఇందులో స్మరించడం చాలా ఔచిత్యంగా వుంది. మాగ్జిం గోర్కి శ్రామిక ఉద్యమాల రచయిత. సోషలిజం ప్రవక్త. చంద్రశేఖర్ ఆజాద్; మాడం కామా, విదేశాలలో జాతీయ జండా ప్రకంపనలు సృష్టించడం, హరికిషన్ సింగ్ సూర్జిత్ మార్క్సిస్ట్ ఉద్యమనేతగా ఉద్యమ జైలు జీవితాలు తప్పకుండా అందర్ని ఆకర్షిస్తాయి.

అంతర్జాతీయ స్థాయి నుండి ప్రాంతీయ స్థాయికి వచ్చి సత్యభాస్కర్ ఒక త్యాగమూర్తి పొట్టిశ్రీరాములును స్మరించుకోవడం ఆయన విజ్ఞతకు నిదర్శనం. ప్రతిమనిషి స్వరాష్ట్రం దృష్టిలో ప్రాంతీయంగా, దేశభక్తి దృష్టిలో జాతీయంగా, విజ్ఞాన సంపాదన దృష్ట్యా అంతర్జాతీయంగా అన్ని విషయాలు తెలుసుకొని మెలగవలసిన ప్రపంచీకరణ సిద్ధాంతాల కాలమిది.

ఈ పుస్తకం మరీ పెద్ద పుస్తకం కాకపోయినా ప్రతివ్యక్తి చదవవలసిన గ్రంథం. ఏ దేశపాలకులయినా ఈ పుస్తకాన్ని తమ దేశ భాషల్లోకి అనువదింపచేసి యువతకు పాఠ్యగ్రంథంగా ఏర్పర్చడం చాలా అవసరమని నేను భావిస్తాను. కాలక్రమంలో రచయిత పూనుకుని ఈ గ్రంధాన్ని ఆంగ్లంలోకి కూడా అనువదింపచేసి ప్రచురిస్తే ఆయన సంపూర్ణ లక్ష్యం సిద్ధిస్తుంది. వయసుమళ్ళిన నాలాంటివారికే విజ్ఞానదాయకంగా వున్న ఈ గ్రంథం సర్వజన ఆదరణ పొందాలని ఆశిస్తూ, సత్యభాస్కర్ రచయితను నా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

కృష్ణానంద, కళా ప్రపూర్ణ, సంస్కృతీభూషణ్

**15.09.2012.** **డా. పోతుకూచి సాంబశివరావు**

ఇం.నెం. 1-3-1/18,

కవాడిగూడ, హైదరాబాద్-80,

ఫోన్:(040)-27533177,

9959795618.

# ముందుమాట

ఎందరో మహానుభావులు. అయితే అందరిని అన్నివేళలా గుర్తుంచుకోలేము. కాని కొందరిని మాత్రము నిరంతరము గుర్తు చేసుకోవాల్సిందే. వారి నుండి స్ఫూర్తి పొందాల్సిందే!అలాంటి వారిని సత్యభాస్కర్‌గారు 'మహోన్నతులు'ద్వారా మనకు పరిచయం చేస్తున్నారు.

తమ ఆలోచనలద్వారా, తమ అన్వేషణలద్వారా, తమ నడవడికల ద్వారా– సమాజాన్ని ప్రభావితం చేసిన కొంతమంది గురించి క్లుప్తంగా, సూటిగా తెలుసుకోవడానికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుంది. ఇందులోని కొందరు మనకు తెలిసిన వారైతే కొంతమంది ఎవరికీ తెలియకుండా మరుగున పడిపోయినవారు ఉన్నారు. ప్రపంచం గర్వించదగ్గ రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలు, కవులు, శాస్త్రవేత్తలు, విప్లవకారులు ఈ పుస్తకంలో మనల్ని పలకరిస్తారు. ఉత్సాహాన్నిస్తారు. ఉత్తేజపరుస్తారు.

పేదరికం నుండి పుట్టిన ఆకలి జీవితాన్నే అపహాస్యం చేస్తే–హాస్యాన్నే పేదరికంపై ఆయుధంగా ప్రయోగించి పేదరికాన్ని జయించిన ప్రపంచ ప్రఖ్యాత నటుడుగా నిలిచిన చార్లి చాప్లిన్ ఇందులో వున్నారు. అంధులకు విద్యాయుధాన్ని అందించిన లూయీ బ్రెయిలి, రేడియోని కనుగొన్న మార్కొనిలాంటి శాస్త్రవేత్తలను, 'అమ్మ'ను కన్న మాగ్జింగోర్కి వంటి రచయితలను, కవులను ఇందులో మనం చూడవచ్చు. ఇలా సమాజంలోని అనేక రంగాలలో విశేష కృషి చేసిన వారందరిని ఒక దగ్గర చేర్చి ముద్రించడము నిజంగా అభినందించదగిన ప్రయత్నం.

ఇందులోని రచనలు కొత్తవేమీ కాదు. ఇప్పటికే 'కార్మికలోకం'పత్రిక ద్వారా విశేష ప్రజానీకంలోకి వెళ్ళి ప్రజాదరణ పొందినవే.

పాఠకులు సత్యభాస్కర్ చేస్తున్న ప్రయత్నాన్ని ఆదరిస్తారని, ఆదరించాలని కోరుతున్నాను.

**–మహమ్మద్ అబ్బాస్**
**సంపాదకులు, కార్మికలోకం మాసపత్రిక**

# ఆప్తవాక్యాలు.....

ఎందరో మహానుభావులు, తత్వవేత్తలు, సంఘసంస్కర్తలు, జ్ఞానధనులు, స్వాతంత్ర్యసమరయోధులు మానవ సమాజ వికాసానికి, అభివృద్ధికి ఎంతో కృషి చేసారు. వారందరినీ పరిచయం చేయాలని సంకల్పించాడు.

సాధారణంగా ప్రపంచాన్ని మలుపుతిప్పే భావాలను, ఆలోచనలను వెలుగులోకి తెచ్చే ప్రక్రియను అభివృద్ధి నిరోధకులకు యిష్టం వుండదు. కానీ సమాజం మారుతున్న క్రమంలో, గతాన్ని గుర్తుంచుకొనడానికి నేటి వర్తమానానికి అత్యంత అవసరంగా ఉన్న నేపథ్యంలో ఈ ప్రయత్నం ఎంతో అవసరం. శాస్త్రీయ ఆలోచనలు, భావాలు దారితప్పుతున్న అనేక రకాల వ్యక్తులను, ఉద్యమాలను ఆలోచింపచేస్తాయి.

స్వాతంత్ర్య ఉద్యమ ఫలాలు నేటికీ అందని ద్రాక్ష పండుగానే మిగిలిన నేపథ్యంలో ఒక ఖుదిరాంబోస్ త్యాగం,ఒక చంద్రశేఖర్ ఆజాద్ బలిదానం గుర్తుచేయడం బాగుంది.

ఎంతోమంది జీవితాలలో విద్య అనేది సమస్యల పరిష్కారానికి తోడ్పడవలసిన సమయంలో వ్యాపారం మారింది. భవిష్యత్ తరాలు తరగతి గదిలో రూపుదిద్దుకొనవలసిన తరుణంలో విద్య వ్యాపారంగా మారి, కోట్లాది భావిజీవితాలను బలితీసుకుంటున్న అర్థంలేని, శాస్త్రీయతలేని చదువులు కొనసాగుతున్న నేపథ్యంలో ఒక ఈశ్వరచంద్ర విద్యాసాగర్ సంఘసంస్కరణోద్యమాలను, ఒక రవీంద్రనాథ్ టాగూర్ చేపట్టిన విద్యా వికాస ప్రక్రియలను నేటి తరానికి పరిచయం చేయాల్సిన అవసరం ఎంతగానో ఉన్నది. గేయాలు, కవిత్వం, సంగీతం, లలితకళలు దాదాపు కనుమరుగు అవుతున్నందున ఆనాటి విద్యావేత్తలు, సంస్కర్తల ప్రయోగాలు, అడపాదడపా తప్పటడుగులు వేసే యువతరానికి స్ఫూర్తినిస్తాయి.

ఒక దిక్సూచి లేకుండా, ప్రత్యేక శ్రద్ధలేకుండా సమాజంలోని విష సంస్కృతులలో అగమ్యగోచరంగా జీవితాలు వెళ్ళదీస్తున్న నేటి యువతకు–
సమాజంలో అనేక వ్యవస్థలు భ్రష్టుపట్టినట్లుగానే వైద్యరంగం పూర్తిగా ప్రైవేట్‌రంగంవైపు పయనిస్తూ, సామాన్య పీడిత ప్రజల పక్షం ఎవరు నిలుస్తారు? అట్టడుగు వారికి ఎవరి నుండి సహాయం లభిస్తుందని ప్రశ్నలు చుట్టుముట్టినపుడు ఒక ప్రేరణ కావాలి! ఒక హృదయం కావాలి! అలాంటి ప్రేరణే డా॥కొట్నిస్.తన దేశం,మరో దేశం అని చూడకుండా చైనాదేశపు ప్రజల పక్షాన నిలిచి వారి ఉద్యమానికి సహకార ప్రదాతగా నిలిచాడు. అంతేకాదు ఆ దేశంలోని ప్రజలందరి హృదయాలలో నిలిచిపోయిన డా॥కొట్నిస్ ఆలోచనా విధానాన్ని, మానవ హృదయాలను కదిలించే త్యాగ లక్షణాన్ని,

నేటి వైద్యరంగాలలోని వారికి గుర్తుచేయడం అవసరంగానే వున్నది.

ఇక మన సాహిత్య రంగంలో, "నేను సైతం"అని ప్రారంభమై, సాంప్రదాయ కవిత్వ నడ్డి విరిచి, ప్రజాసాహిత్యాన్ని ప్రచారంలోకి తీసుకువచ్చి, మొట్టమొదటిగా వచన కవిత్వంలో పీడిత ప్రజల పక్షాననిలబడి, విప్లవసాహితీవేత్తగా నిలిచిన శ్రీశ్రీని నేటి యువతరానికిపరిచయం చేయడం అవసరం.

కార్మిక వర్గ రచయిత, ప్రపంచంలోలో 120 భాషలలో అనువదించబడ్డ 'అమ్మ' నవల సృష్టికర్త 'మాగ్జింగోర్కి'ని నేటి యువకార్మిక లోకానికి గుర్తుచేస్తూ, ఉద్యమ నాయకులకు మరోసారి ప్రపంచకార్మిక వర్గ ఉద్యమ చైతన్యాన్ని గుర్తు చేయడానికి రచయిత ప్రయత్నించడం సమంజసం.

27సం॥లకు పైగా దేశ ప్రజల స్వేచ్ఛకోసం ప్రయత్నించిన 'నెల్సన్ మండేలా',దేశప్రజల విముక్తికోసం తన దేశ పరిస్థితులకు అనుగుణంగా పోరాటాలను నిర్మించి జనచైనాను నిర్మించిన మావో–బానిసత్వాన్ని ఎదిరించి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల గురించి పోరాడిన సరిహద్దుగాంధీ,హిట్లర్‌ను గేలిచేస్తూ నటించిన మహానటుడు 'చార్లీ చాప్లిన్' ఎందరో, ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేసి, భవిష్యత్ తరాలకు వారి మస్తిష్కం నుండి జాలువారిన భావాలు మనకు అందజేసారు.

అయితే సమాజంలోని అనేక వర్గాలు ప్రత్యేకించి, దోపిడి వర్గాల ప్రచారాలు, ప్రయత్నాలు మనలను, మన ఉద్యమ నాయకులను, ఉద్యమకారులను పక్కదారి పట్టించడానికి కొంతమేరకు కృషి చేస్తాయి. ప్రజలు తాము సృష్టించుకుంటున్న ప్రజాచైతన్యాల ద్వారా వాటిని త్రిప్పి కొట్టడానికి అక్కడక్కడ చేతనైన మేరకు ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. చేస్తారు కూడా. అలాంటి ప్రజాఉద్యమాలకు ఈ మహోన్నతులను, వారి ఆలోచనలను, సిద్ధాంతాలను, భావాలను మరోసారి గుర్తుంచుకునేలా సత్యభాస్కర్ చేసిన ప్రయత్నం పీడిత ప్రజల పక్షమే అని నిరూపించింది.

ప్రజలకోసం, కార్మిక వర్గ చైతన్యం కొరకు సత్యభాస్కర్ కలంనుండి మరిన్ని రచనలను ఆహ్వానిస్తూ

**– చిక్కు మురళీమోహన్**
సామాజిక కార్యకర్త
**Cell.no.9849097586**

## ఆప్తవాక్యాలు.....

### మహనీయుల జీవితచరిత్రలకు అద్దంపట్టిన సత్యభాస్కర్!

దాదాపు 40 మంది రాష్ట్ర, దేశ , అంతర్జాతీయ మహనీయుల జీవిత చరిత్రల్ని ఒకేచోట అందుబాటులోకి తేవడం– మీ చేతిలో మంచి పుస్తకం. ఈ అంశాలన్నీ 'కార్మికలోకం'లో నెలనెలా ప్రచురితమైనవి గమనార్హం. చిన్న పిల్లల నుండి పెద్దలవరకు ఎవరికి కావలసిన అంశాలు వారు తెలుసుకొనేలా ఈ వ్యాసాలు ఉన్నాయి.

చరిత్రను క్రమంగా శీర్షిక, పరిచయం, వివరణ మరియు భరతవాక్యంగా ప్రతీ వ్యాసం లిఖించబడింది. సత్యభాస్కర్ మంచి కథకుడు కావడం వల్ల విషయాల్ని అంచెలంచెలుగా క్రమపద్ధతిలో వివరించి చదువరికి కళ్ళకు కట్టినట్లు విషయాన్ని స్పష్టీకరించారు.. ప్రతి మహనీయుని ఫొటో వ్యాసం చదవడానికి ముందు చూడడం వల్ల వ్యాసంలో ప్రతి అంశంలో ఆ వ్యక్తి కనిపించడం మరో విశేషం.ప్రతివ్యాసానికి ఇచ్చిన శీర్షిక తలమానికం. ఆ వ్యక్తి గొప్పదనాన్ని ఒకే వాక్యంలో చెప్పడం కూడా బాగుంది. అవసరమైన చోటు వివరణ, సూక్తులు, నానుడులు వంటి వాడడం వ్యాసాలకు వన్నెతెచ్చాయి.

పిల్లలు పెద్దలు అందరూ చదవవలసిన మంచి పుస్తకం. మనకు తెలియని కొత్తకొత్త అంశాలు ఖచ్చితంగా ఈ వ్యాసాలలో తారసపడతాయి. ఇది మరోరకంగా చెప్పాలంటే సమాజానికి ఇచ్చిన పాఠ్యపుస్తకం. ఈ పుస్తకం ప్రతి విద్యాసంస్థలో, గ్రంథాలయాల్లో మరియు ఇండ్లలో తప్పకుండా ఉండాలి. సత్యభాస్కర్‌గారి కృషిని అభినందిస్తూ మరిన్ని ఇలాంటి మంచి పుస్తకాలు ప్రచురించాలని ఆశిస్తూ...

**–డా॥ విప్లవ్‌దత్‌శుక్లా**

కవి, విద్యావేత్త, అధ్యాపకుడు

Cell.no.9849185878

# రచయిత మాట



**'కార్మికలోకం'**-సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటి అధికార మాస పత్రిక, 25సం॥లు పైగా ప్రచురించబడుతూ, వేలాదిమంది పాఠకుల, ముఖ్యంగా సంఘటిత, అసంఘటిత కార్మిక పాఠకుల ఆదరణ పొందుతోంది. అటువంటి విశిష్ట చరిత్రగల ఈ పత్రికలో 'ప్రొఫైల్స్' శీర్షికను నాకప్పగించి, మానవజాతి విముక్తికోసం, సమాజహితంకోసం, సమ సమాజ స్ధాపన కోసం వివిధరంగాలలో కృషిచేసిన మహోన్నతుల జీవితాలను పరిచయం చేసే అవకాశాన్ని నాకు కల్పించారు. దానికి **'కార్మికలోకం'** ఎడిటోరియల్ బోర్డుకు, సిఐటియు రాష్ట్ర కమిటికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

వర్తమానంలో మనం నిర్వహించాల్సిన చారిత్రిక బాధ్యతను ఈ పుస్తకంలోని విశిష్ట వ్యక్తుల జీవితచరిత్రలు తెలియజేస్తాయి. ఉద్యమ క్రమంలో ఎదురయ్యే ఆటుపోట్లను తట్టుకునే గుండె నిబ్బరాన్ని ఇస్తాయి. ఆశయ సిద్ధికోసం ఆనాడు వాళ్ళు ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలు, జీవిత త్యాగాలు నేటి తరానికి గొప్ప ప్రేరణను ఇస్తాయి. వందల సంవత్సరాలు గడిచినా వాళ్ళను మనం స్మరిస్తున్నామంటే, మానవాళి ప్రగతికి తోడ్పడిన వారిని సమాజం ఎన్నడూ మరిచిపోదని, వారి త్యాగాలను, సాహసాలను చరిత్ర కీర్తిస్తూనే వుంటుందని మనం గుర్తించాలి. నేటి ప్రపంచీకరణ యుగంలోకూడా ప్రపంచవ్యాప్తంగా దోపిడి, పీడనలకు వ్యతిరేకంగా సాగుతున్న వివిధరకాల పోరాటాలలో పాల్గొంటున్న ఉద్యమకారులకు ఈ పుస్తకం స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నాను.

ఈ పరిచయ వ్యాసాలలోని సమాచారం కొన్ని పుస్తకాలు, పత్రికలు ఎక్కువగా ఇంటర్‌నెట్ నుండి సేకరించబడింది. ఆయా పుస్తక, పత్రిక మరియు వెబ్ రచయితలకు నా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు.ముందు మాట రాసిన స్వాతంత్ర్య సమర యోధులు, కవి, రచయిత, కళాకారుడు, ప్రముఖ సాహితీవేత్త, మేధావి డా॥పోతుకూచి సాంబశివరావుగారికి, ఆప్తవాక్యాలు పలికిన మిత్రులు చిక్కు మురళీమోహన్, డా॥విప్లవ్‌దత్‌శుక్లాలకు నా కృతజ్ఞతలు. కార్మికలోకం ఎడిటర్ కా॥అబ్బాస్‌కు నా ప్రత్యేక ధన్యవాదాలు.

-సత్యభాస్కర్

Cell.no.8297127921,9848391638, satyabhaskar2001@yahoo.com

# విషయ సూచిక


| | |
|---|---|
| | పేజి.నెం. |
| 1.ఉపఖండంలో ఉదయించిన సూర్యుడు-**ఫైజ్ అహ్మద్ ఫైజ్**......... | 12 |
| 2.భారత కమ్యూనిస్టు ఉద్యమ మార్గదర్శి - **రజనీపామీదత్**........... | 15 |
| 3.రేడియో సృష్టికర్త.................................. మార్కొని | 18 |
| 4,ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన **అమరజీవి** ....... | 21 |
| 5.మానవాళికి మహోపకారం చేసిన మన తెలుగువాడు..**ఎల్లాప్రగడ సుబ్బారావు**.. | 24 |
| 6.శాంతి,మతసామరస్యం,దేశఐక్యతలను ప్రబోధించిన **సరిహద్దుగాంధి**.. | 27 |
| 7.అంధుల జ్ఞాననేత్రం ..................................బ్రెయిలి . | 30 |
| 8.కేంద్ర కార్మిక సంఘం తొలి అధ్యక్షుడు **శ్రీ లాలా లజపతి రాయ్**.... | 34 |
| 9.వందేమాతరం గేయ రచయిత - **శ్రీ బంకించంద్ర ఛటర్జీ** ......... | 37 |
| 10.బెంగాల్ సమాజ పునర్వికాసానికి ప్రాణం పోసిన ..**ఈశ్వరచంద్ర విద్యాసాగర్** | 40 |
| 11.బెంగాల్ వీర కిశోరం .................... **ఖుదిరాంబోస్** | 43 |
| 12.చీకట్లను పారదోలిన శాస్త్రవేత్త............**థామస్ ఆల్వా ఎడిసన్** | 46 |
| 13.స్వాతంత్ర్యం-సోషలిజం కోసం ఆత్మబలిదానం..**చంద్రశేఖర్ ఆజాద్** | 49 |
| 14.పీడిత వర్గంకోసం కలం పట్టిన మహా కవి ............... **శ్రీశ్రీ** | 53 |
| 15.భారతమాత ముద్దుబిడ్డ..............................మేడం కామ | 55 |
| 16.భారత కార్మికోద్యమ వేగుచుక్క ...**నారాయణ్ మేఘాజి లొఖాండె** | 58 |
| 17.మార్కిస్టు యోధాగ్రేసరుడు .......**కా॥హరికిషన్‌సింగ్ సూర్జిత్** | 62 |

పేజి.నెం.

18.తొలితరం ట్రేడ్ యూనియన్ నేత ..**మఖ్దూం మొహియుద్దీన్** **65**

19.చైనీయుల ఆరాధ్య వైద్యుడు ..................**డా॥కొట్నీస్** **68**

20.చిట్టగాంగ్ విప్లవోద్యమ సేనాని ......**మాస్టర్‌దా సూర్యసేన్** **71**

21.భారత కార్మికోద్యమ క్రాంతిదర్శి.. **మళయాపురం**

**సింగరవేలు చెట్టియార్** **75**

22.గదర్ విప్లవం నుండి కమ్యునిస్టుగాఎదిగిన **బాబా గురుముఖ్‌సింగ్** **79**

23.జాతీయ గీతాన్ని అందించిన ...............**విశ్వకవి**

**రవీంద్రనాథ్ ఠాగూర్..** **82**

24.స్వాతంత్ర్య సమరంలో మరువలేని మహానాయకుడు-

**రాస్ బిహారి బోస్** **86**

25.విశ్వ మానవుడు మహానటుడు ............ **చార్లీచాప్లిన్** **89**

26.దక్షిణాఫ్రికా జాతిపిత .............. **నెల్సన్ మండేలా** **91**

27.చైనా విముక్తి ప్రదాత ............. **మావో జె డాంగ్** **94**

28.'స్పార్టకస్' నవలా రచయిత ................ **హోవర్డ్ ఫాస్ట్** **98**

29.సామ్యవాద సమరసింహం.................... **చెగువేరా** **101**

30.శ్రామిక మహిళా ఉద్యమ మార్గదర్శి ............ **క్లారా జెట్కిన్** **105**

31.చిలీ ప్రజా కవి ..............................**పాబ్లో నెరూడా** **109**

32.అమెరికన్ సామ్రాజ్యవాదానికి తలవంచని ధీరుడు**ఫిడల్‌కాస్ట్రో** **112**

33.శ్రామికవర్గ రచయిత ........................**మాగ్జిం గోర్కి** **116**

# ఉపఖండంలో ఉదయించిన సూర్యుడు ఫైజ్ అహ్మద్ ఫైజ్



"...క్రూరత్వం, అణచివేతల శిఖరాలు
దూదిపింజల్లా తేలిపోతాయి
అణచివేత పాదాలక్రింద
భూమి శబ్దంతో కంపిస్తుంది
నియంతల శిరస్సులమీద
ఉరుములు బద్ధలవుతాయి
సింహాసనాలు తలక్రిందులవుతాయి
రాజభవనాలు కూలదోయబడతాయి..."

నేడు ఈజిప్టు, టునిషియా, లిబియా వంటి పలు దేశాలలో జరుగుతున్న ప్రజాపోరాటాలను చూస్తే ఈ కవిత్వం గుర్తుకువస్తుంది. కాని ఈ పంక్తులు నాలుగైదు దశాబ్దాల క్రితం "హమ్ దేఖేంగే" అనే కవితా సంపుటిలోనివి. ఆ కవి పాకిస్తాన్‌కు చెందిన ఫైజ్ అహ్మద్ ఫైజ్. ఆయన గురించి చెప్పుకోవాలంటే, ఈ శతాబ్దిలోని అత్యున్నత కవులలో ఒకడిగా కీర్తించబడ్డవాడు. ఉర్దూకవిత్వాన్ని విప్లవీకరించినవాడు. జర్నలిస్టు, సినీ నిర్మాత, ట్రేడ్ యూనియనిస్టు, వ్యాఖ్యాత, ఉపాధ్యాయుడు, అనువాదకుడు, లెనిన్ శాంతి బహుమతి పొందినవాడు, బ్రిటిష్ సైన్యంలో చేరి లెఫ్టినెంట్ కల్నల్ స్థాయికి ఎదిగినవాడు. ఇవన్నీ చెప్పడంతోనే ముగిస్తే, ఫైజ్ అహ్మద్ ఫైజ్ వ్యక్తిత్వ పరిచయం అసంపూర్ణమవుతుంది. అన్నిటికన్నా మిన్నగా ఆయన గొప్ప మానవతావాది. ఆయనలోని మానవత్వమే అతడిని మార్క్సిజంవైపు నడిపించింది. కమ్యునిస్టును చేసింది. ఆయనకు అంతర్జాతీయ శ్రామికవర్గ దృక్పధాన్ని అలవర్చింది. ఒక ప్రముఖుడు వర్ణించినట్టుగా ఆయన "ప్రపంచవ్యాప్తంగా వున్న

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1386](http://kinige.com/kbook.php?id=1386)**

* * *

**Read other books by Satya Bhaskar @**

**[http://kinige.com/kbrowse.php?via=author&name=Satyabhaskar&id=78](http://kinige.com/kbrowse.php?via=author&name=Satyabhaskar&id=78)**